మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
మంగళవారం | 13 | అక్టోబర్ | 2026 | పేజీలు : 10



2వ పేజీలో

## ఏయూ ఇంచార్జి వీసీగా ఆచార్య పులిపాటి కింగ్

**ఆంధ్రవిశ్వవిద్యాలయం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంచార్జి వీసీగా రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్‌ను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామల రావు జి.ఓ ఆర్.టి 323ను జారీ చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అమెరికాలో ఈ నెల 8 నుంచి 19వ తేదీ

### ఎన్నికల కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో

# పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

- ఆంధ్ర విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్
- కౌంటింగ్ గదులు, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్, ఫుడ్ కౌంటర్ల ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు
- ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల్లో రిసెప్షన్, అటెండెన్స్, పోలీస్, ఫుడ్ కౌంటర్లు, పార్కింగ్ సదుపాయాలు కల్పించాలి.



2వ పేజీలో

**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆంధ్ర

## పీజీఆర్ఎస్ పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



2వ పేజీలో

- ప్రజలకు నాణ్యమైన సేవలందించి సంతృప్తి స్థాయిని పెంచాలి
- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- వివిధ సమస్యలపై 296 వినతులు సమర్పించిన ప్రజలు

**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీలను నాణ్యతతో, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పీజీఆర్ఎస్‌పై పర్యవేక్షణ చేస్తున్నందున అధికారులు ఈ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వివిధ శాఖలకు అందిన అర్జీలు, వాటి పరిష్కార విధానంపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 101 ఫిర్యాదులు




**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం 101 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ప్రత్యక్షంగా నగర పోలీసు సమావేశ మందిరంలో ఉండి ఫిర్యాదులు స్వీకరించారు. నగర సబ్-డివిజన్ ఏసీపీలు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. 101 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ సమస్యలను రిపోర్టుల ద్వారా సీపీ అందజేశారు. సీపీ ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి



**ఒకటి తరువాయి** విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోని కౌంటింగ్ కేంద్రాలను, అన్ని జోన్ల పరిధిలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను పటిష్టంగా సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అథారిటీ కేతన్ గార్గ్ అదనపు కమిషనర్లు, ప్రధాన ఇంజినీర్, చీఫ్ సిటీ ప్లానర్, అందరు జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోని న్యూ క్లాస్ రూమ్ బ్లాక్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కంప్యూటర్ సైన్స్, కెమికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎకనామిక్స్, ప్రిన్సిపల్ బ్లాక్, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్స్, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ తదితర బ్లాకులను,విభాగాలను కమిషనర్ విస్తృతంగా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియకు అనువైన గదులను గుర్తించి, తగినంత గాలి, వెలుతురు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. కౌంటింగ్ గదుల్లో ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేపట్టాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ కేంద్రాలు, ఫుడ్ కౌంటర్లను అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ గదులు, రూట్ మ్యాప్‌ల వివరాలను ముందుగానే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని, అదనపు కమిషనర్లు, ప్రధాన ఇంజినీర్, చీఫ్ సిటీ ప్లానర్, అందరు జోనల్ కమిషనర్లు, సంబంధిత ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లను సమీక్షించాలని సూచించారు. ఎటువంటి లోపాలకు తావులేకుండా అవసరమైన సదుపాయాలను ముందుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామగ్రిని అన్ని జోన్ల పరిధిలో నిర్దేశించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఇప్పటికే తరలించినట్లు కమిషనర్ తెలిపారు. ఆయా కేంద్రాల్లో రిసెప్షన్ సెంటర్, అటెండెన్స్ కౌంటర్, ఫుడ్ కౌంటర్, పోలీస్ కౌంటర్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను అందరు జోనల్ కమిషనర్లు స్వయంగా పరిశీలించి, అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, సామగ్రి పంపిణీ, సిబ్బంది రాకపోకలు సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేసి, ఎన్నికల మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మేయర్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ దయానిధి, అదనపు కమిషనర్లు కే. రమేష్, డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజినీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావు, అందరు జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజినీర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ ప్లానర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ప్లానింగ్ అధికారులు, అమెనిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.







# ఏయూ ఇంచార్జి వీసీగా ఆచార్య పులిపాటి కింగ్

**ఒకటి తరువాయి** వరకు పర్యటించడానికి, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ మొబిలిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ప్రోగ్రాములపై చర్చించడానికి అనుమతిని మంజూరు చేసినట్లు ఈ ఉత్తర్వులలో పేర్కొంది. అదే విధంగా పైన పేర్కొన్న కాలానికి గాను ఏయూ రెక్టార్ పనిచేస్తున్న ఆచార్య పులిపాటి కింగ్‌ను విశ్వవిద్యాలయం ఇంచార్జి వీసీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్‌ను పలువురు ఆచార్యులు కలిసి అభినందించారు.

# పీజీఆర్ఎస్ పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**ఒకటి తరువాయి** ఈ సందర్భంగా మొత్తం 296 అర్జీలు అందగా, రెవెన్యూ క్లినిక్‌కు 38, జీవీఎంసీకి 77, పోలీస్ శాఖకు 19, ఇతర శాఖలకు 162 అర్జీలు వచ్చాయి. జేసీ, డీఆర్వో, అదనపు కమిషనర్ లతో కలిసి ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈ క్రమంలో అర్జీల పరిష్కారంలో ఇంప్రాపర్ రెడ్రెస్సల్, ప్రీ ఆడిట్, సూపర్ ఆడిట్ ప్రక్రియల్లో తప్పులు గుర్తించిన అధికారులను పిలిపించి కలెక్టర్ వివరణ కోరారు. ముఖ్యంగా జీవీఎంసీ పరిధిలో అందుతున్న వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపడంలో అధికారులు విఫలమవుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడకుండా సరైన విచారణ నివేదికలు సమర్పించని ముగ్గురేసి అధికారులను పిలిపించి వివరణ కోరారు. విచారణకు హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శేషశైలజను ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లకు ప్రత్యేకంగా 10 గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అధికారి లాగిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇకపై అర్జీల నమోదు సమయంలోనే సంబంధిత అంశం ఫిర్యాదా లేదా సర్వీస్ రిక్వెస్టా అనేది గుర్తించి, దానికి అనుగుణంగా నమోదు చేయాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం అర్జీలను పరిష్కరించినట్లు నమోదు చేయడం కాకుండా, సమస్యకు వాస్తవ పరిష్కారం చూపాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు, అదనపు కమిషనర్ సత్యవేణి, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శేషశైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం అమ్మాయిల ప్రతిభ

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ లో రన్నరప్ గా విశాఖ జట్టు



**విశాఖపట్నం / తాడికొండ (గుంటూరు జిల్లా) , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** 9వ రాష్ట్రస్థాయి మెన్ అండ్ ఉమెన్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ అక్టోబర్ 11, 12 తేదీలలో గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించారు. ఉమెన్ విభాగం నుంచి 20 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో విశాఖపట్నం జిల్లా అమ్మాయిల జట్టు మంచి ప్రతిభను కనబరిచి రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, విశాఖపట్నం జిల్లా సెక్రటరీ ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ఈ విజయం వెనుక క్రీడాకారుల శ్రమ ఎంతో ఉందని, కష్టపడితే ఫలితం రాకుండా ఉండదని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు దొంతల అప్పలనాయుడు, షూటింగ్ బాల్ అసోసియేషన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ బి. సత్యం, బి. రాము, జాయింట్ సెక్రటరీ జనార్ధన్, కోశాధికారి కె. ప్రసాద్, కమిటీ మెంబర్స్ కె. కాశి, ఎం. సురేష్, బి. రాజేష్, బి. రవి, ఎస్. సంతోష్ కుమార్ తదితరులు ప్లేయర్స్ ను అభినందించారు.

# రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత

**- పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పార్టీ ఐడి కార్డులు అందజేత**
**- విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు**



**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు నాయి బ్రాహ్మణ, శెట్టి కర్ణం జిల్లా సంఘాల ప్రతినిధులు, అలాగే రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వివిధ వార్డుల నుంచి పార్టీ తరపున పోటీ చేయాలని ఆశిస్తున్న నాయకులు కలిసి తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.. రాబోయే గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులకు, తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతూ, పార్టీ విజయానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర, జిల్లా పార్టీ కమిటీ సభ్యులకు పార్టీ ఐడీ కార్డులు అందజేశారు. పార్టీ కమిటీల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులకు అధికారిక గుర్తింపు కల్పించడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో వారి పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఐడీ కార్డులు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మిగిన రాష్ట్ర,జిల్లా కమిటీ నాయకులకు ఐడి కార్డులు పంపిణీ విడతల వారిగా అందజేస్తామని తెలిపారు. ఈసమావేశంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి మొల్లి అప్పారావు , సీఈసీ మేనర్ కోలా గురువులు , పార్టీ నాయకులు కట్టుమురి సతీష్, బాణా శ్రీనివాసరావు,రెయ్యి వెంకటరమణ,పీలా వెంకటలక్ష్మి, అనిల్ కుమార్ రాజు,పి.వి సురేష్,చెన్న జానకిరామ్,ఊరుకోటి రామచంద్రరావు, మహమ్మద్ ఇమ్రాన్,బర్కత్ అలీ,బల్లా లక్ష్మణ్,గుండపు నాగేశ్వరవు,ప్రసాద్ రాజు,శ్రీదేవి వర్మ,కృపా,ప్రేమ్ కిరణ్,ఉమా మహేష్,రాజబాబు,మార్కెన్డేయులు,మనోజ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# విస్తృతంగా సమాధాన సమరహో ప్రచారం

**"మధ్యవర్తిత్వం- దేశం కోసం అవగాహన మరియు ప్రచారం**




**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రత్యేక అవగాహన కార్యక్రమం సోమవారం రైల్వే న్యూకొలని, తాటిచెట్లపాలెం ప్రాంతంలో నిర్వహించింది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆర్. సన్యాసి నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.సుప్రీం కోర్టు సహా వివిధ న్యాయ స్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యం గా, త్వరితగతిన పరిష్కరించుకునేందుకు "సమాధాన సమరహో 2026" పేరుతో ఈ సమ న్యాయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆగస్టు అయిదవ తేదీన ప్రారంభమైన ఈ ప్రత్యేక మధ్యవర్తిత్వం అవగా హన ప్రచారం 90 రోజుల పాటు కొనసా గుతుందని నిర్వాహకులు తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కోర్టు కేసులను పరిష్కరించు కోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఉభయ పక్షాల మధ్య సత్సంబంధాలు దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొన్నారు. "దేశం కోసం మధ్యవర్తి త్వం" సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ఈ 90 రోజుల ప్రచార కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు అబ్దుల్ మునీర్ ముషాద్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ వినతి



**విశాఖ , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినా.. విశాఖ జిల్లా లో కొన్ని కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థలు యధావిధిగా కొనసాగుతున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు deo , rio కి ఎన్ని సార్లు విన్నపించిన వాళ్ళు విద్యాసంస్థల పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఈరోజు ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా బృందం జిల్లా కలెక్టర్ గారికి వినతి అందజేశారు. ఇప్పటికైనా అని విద్యాసంస్థలు దసరా సెలవులు ఇవ్వాలని. సమస్య పరిష్కారం అవ్వని ఎడల జిల్లా లో విద్యార్థుల అందరితో ఆందోళన బాట పడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి అజయ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి. అజయ్ , జిల్లా ఉపాధ్యక్షులు కౌశిక్ , మౌనిక , జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ , కుసుమంజలి, జిల్లా కమిటీ సభ్యులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

**అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి : వైసిపి**



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడెంకొత్తవీధి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం గూడెంకొత్తవీధి పంచాయతీ పరిధిలోని నక్కలమెట్ట గ్రామంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పంచాయతీ అధ్యక్షుడు కొర్ర నూకరాజు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో నిరుద్యోగ భృతి, కొత్త ఇళ్లు, కొత్త పింఛన్లు, మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం వంటి హామీలు అమలు కాలేదని గిరి ప్రసాద్ విమర్శించారు. ఈ అంశాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించినా, వారి విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో సాధించే విజయాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు కానుకగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గూడెంకొత్తవీధి మాజీ ఎంపీపీ బోయిన కుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ, అరకు పార్లమెంట్ నాయకుడు గెమ్మెల జోగిరాజు, మండల ఉపాధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, సోషల్ మీడియా అధ్యక్షుడు పాతూను లక్ష్మణ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొర్ర కృపా, రింతాడ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు సోబోయి రామూర్తి, సీనియర్ నాయకులు గబుళంగి సతీష్, పవన్, పిండి రామకృష్ణ, ముక్కలి గిరిప్రసాద్, జంబు రాజారావు, శాంతిరాజు, నీలకంఠం, సుబ్బారావు, త్రినాథ్, దేవదాస్, గురుస్వామి, జాన్సన్, మార్క్, రాంబాబు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారాల అభివృద్ధికి రూ.4.20 లక్షల సాయం.. 21 మంది మహిళలకు లబ్ధి

## నిరుపేద గృహిణులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం-సాపిడ్ కోఆర్డినేటర్ అహ్మద్ అలీ



**చింతూరు , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** నిరుపేద గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదిగి, సొంత కాళ్లపై నిలబడాలనే లక్ష్యంతో చింతూరులో పనిచేస్తున్న సాపిడ్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక చేయూత అందించింది. చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న 21 మంది గిరిజన మహిళలను గుర్తించి, ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.4.20 లక్షల ఆర్థిక సాయం అందించింది. మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని కుటుంబాలను ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. చిరు వ్యాపారాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని సంస్థ నిర్వాహకులు భావిస్తున్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా ఆదాయం సంపాదిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ఈ సహాయాన్ని అందించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా మహిళలు తమ ఇంటి ఆవరణలోనే కూరగాయలు పండించుకునేందుకు 12 రకాల కూరగాయల విత్తనాలను కూడా పంపిణీ చేశారు. దీనివల్ల కుటుంబాలకు తాజా కూరగాయలు అందడంతో పాటు, అవసరానికి మించి పండించిన వాటి ద్వారా కొంత ఆదాయం పొందే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. నిరుపేద మహిళలకు నగదు సాయం అందించడంతో పాటు, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం, ఇంటి వద్దనే కూరగాయల సాగుకు అవకాశం కల్పించడం పలువురిని ఆకట్టుకుంది. ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించిన సాపిడ్ సంస్థకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

**నిరుపేద గృహిణులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

నిరుపేద గృహిణులు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా, చిరు వ్యాపారాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలపడేలా ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమని సాపిడి సంస్థ చింతూరు కోఆర్డినేటర్ ఎస్.కె. అహ్మద్ అలీ తెలిపారు. మహిళల్లో ఆర్థిక అసమానతలు తగ్గి, స్వయం ఉపాధి ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్లు జానకి, లక్ష్మి, నాగరాజు, కీర్తి, అంజలి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# భూ సీలింగ్ రైతుల పేర్లను రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి

- టెక్కలి ఆర్డీఓ కు డిక్కల రామ్ కిషోర్ తోపాటు దిమిలాడ పరిసర గ్రామస్తుల అభ్యర్థన
- 40 ఏండ్లుగా భూములు సాగు చేసుకుంటున్నా రికార్డుల్లో చూపని రెవెన్యూ అధికారులు
- 22 ఎ నుండి తొలగించి రైతులకు పాస్ పుస్తకాలు అందించాలని విన్నపం



**టెక్కలి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ఆనాడు పేదల సంక్షేమం కోసం త్యాగం చేసిన భూములకు సంబంధించి, దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అర్హులైన రైతుల పేర్లను తక్షణమే రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి న్యాయం చేయాలని డిక్కల రామ్ కిషోర్ మరియు నందిగాం మండలం దిమిలాడ పరిసర గ్రామాల ప్రజలు టెక్కలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కి విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం డిక్కల రామ్ కిషోర్ విలేకరులతో మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు అయిన డిక్కల కామరాజు తనయుడు, మా తండ్రి డిక్కల పట్టాభి సీతారామరాజు ఉదార స్వభావంతో ఆనాటి కాలంలో పేద ప్రజల సంక్షేమం కోసం తమకున్న 80 ఎకరాల భూమిని పంపకాలకు ఇచ్చారని గుర్తుచేశారు. ఇందులో భాగంగా సుమారు 1980వ దశకంలో ప్రభుత్వం భూ సీలింగ్ చట్టం కింద దిమిలాడ, జల్లపల్లి, లింగాలపాడు, బూరగాం తదితర గ్రామాలకు చెందిన నిరుపేద రైతులకు వివిధ సర్వే నంబర్లలో భూములను పంపిణీ చేసిందని తెలిపారు. ముఖ్యంగా దిమిలాడ రెవెన్యూ గ్రామ పరిధిలోని - సర్వే నెంబర్ 263/1 లో 12 ఎకరాలు, 162/2 లో 17 ఎకరాలు, 97/2 లో మూడెకరాలు ఇతర సర్వే నంబర్లతో కలిపి మొత్తం సుమారు 50 ఎకరాల భూమిని నాటి ప్రభుత్వం పేద రైతులకు కేటాయించిందని పేర్కొన్నారు. భూములు పొందిన నాటి నుండి నేటి వరకు ఆయా గ్రామాల రైతులు సదరు భూములను నమ్ముకునే సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, అయితే సుమారు 40 ఏళ్లు గడిచినా సంబంధిత రైతుల పేర్లు రెవెన్యూ రికార్డులలో నమోదు కాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులు నవీకరించకపోవడంతో రైతులకు ప్రభుత్వ పథకాలు, హక్కులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కావున, రెవెన్యూ అధికారులు స్పందించి పాత రికార్డులను పరిశీలించడంతో పాటు, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేద రైతులను ధృవీకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన రైతుల పేర్లను ఆన్‌లైన్/రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి, వారికి శాశ్వత రక్షణ మరియు న్యాయం చేకూర్చాలని దిమిలాడ గ్రామానికి చెందిన డిక్కల రామ్ కిషోర్ మరియు తదితర రైతులు టెక్కలి ఆర్డీవో ని గ్రామస్థులంతా కలిసి కోరారు.

# కారు మరమ్మతుల పేరుతో డబ్బులు తీసుకుని, కారును అక్రమంగా విక్రయించిన నిందితుడి అరెస్ట్



**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ఆరిలోవ పోలీస్ స్టేషన్, విశాఖపట్నం నగరం కారు మరమ్మతుల పేరుతో డబ్బులు తీసుకుని, కారును అక్రమంగా విక్రయించిన కేసులో నిందితుడి అరెస్ట్..ఆరిలోవ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం. 290/2026, సెక్షన్లు 318(4), 316(2) దీచీ కేసులో కారు మరమ్మతుల పేరుతో డబ్బులు తీసుకుని, కారును యజమానికి తిరిగి అప్పగించకుండా విక్రయించిన నిందితుడిని ఆరిలోవ పోలీసులు అరెస్ట్ చేశారు.

**కేసు వివరాలు:**

నిందితుడు ఎరక రెడ్డి సందీప్ రెడ్డి (33), ఎండాడలో Dadz Garage పేరుతో కారు మరమ్మతుల గ్యారేజ్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో స్వరూప్ అనే వ్యక్తి తన MG Hector ఎరుపు రంగు కారు (రిజిస్ట్రేషన్ నంబర్ AP39KW0246)ను మరమ్మతుల కోసం నిందితుడికి అప్పగించాడు. మరమ్మతుల పేరుతో నిందితుడు బాధితుడి నుంచి విడతలవారీగా మొత్తం రూ.5,70,000/- వసూలు చేశాడు. అయితే, కారును మరమ్మతులు చేసి తిరిగి అప్పగించకుండా, యజమాని అనుమతి లేకుండానే గుంటూరులోని GK Spares వారికి రూ.1,98,000/-కు విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో నిందితుడిని 12-10-2026న అదుపులోకి తీసుకుని, గౌరవ జజీవీ వద్ద హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించడమయినది

**ప్రజలకు సూచన:**

వాహనాలను మరమ్మతుల నిమిత్తం గ్యారేజీలకు అప్పగించేటప్పుడు సంబంధిత పత్రాలు, చెల్లింపుల రసీదులు భద్రపరచు కోవాలి. మోసానికి గురైనట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి.

# గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రింటింగ్ మెటీరియల్ టెండర్ల ఖరారు

## జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ వారి సమక్షంలో



**ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** గ్రామ పంచాయతీ, మండల పరిషత్ జిల్లా పరిషత్ (గుజ) ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రింటింగ్, పోలింగ్ మెటీరియల్ సరఫరా కోసం నిర్వహించిన టెండర్లు ఖరారయ్యాయి. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధించిన పంచాయతీ అధికారులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణ మెటీరియల్ సంబంధించి, సంబంధిత అధికారులతో, బిడ్డర్ల సమక్షంలో టెండర్ బాక్స్ ఓపెన్ చేయించి టెండర్ ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రక్రియలో టెండర్ వివరాలు సంబందించి, గ్రామ పంచాయతీ ఎన్నికలు, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీకి సంబంధించి మొత్తం నలుగురు కాంట్రాక్టర్లు టెండర్లు వేయగా, అందులో ఇద్దరు (2) సాంకేతికంగా అర్హత సాధించారు. మొదటి వారిలో అతి తక్కువ ధరను కోట్ చేసిన వారిని ఖరారు చేసిన "విశాఖపట్నం సూపర్ బజార్" వారికి టెండర్ కేటాయించడం జరిగింది. అలాగే ఎంపీటీసీ ఁ జడ్పీటీసీ ఎన్నికలు మెటీరియల్ సంబంధించి, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణ పోలింగ్ మెటీరియల్ సరఫరాకు సంబంధించిన రెండొవ సంస్థ కు ద్వారా "విశాఖ పట్నం యువ ఎంటర్ప్రైజెస్" వారికి టెండర్ ఖరారైంది. అనంతరం ఈ ప్రక్రియలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ద్వారా పొందిన సంస్థలు గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణ మెటీరియల్ సంబంధించి అధికారులు సూచించిన గడువులోగా, నిర్దిష్ట సమయం లో సంబంధిత మండలాలకు పంపిణీ చేయాల్సిందిగా సూచించారు. పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా కచ్చితంగా పంపిణీ జరిగలని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ పి.ఎస్ కుమార్, డి ఎల్ డి ఓ జయప్రకాష్, పరిపాలన అధికారులు రంగారావు, సుందర్ రావు, బిడ్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వీరవరంలో 102 మంది రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ

## రైతుల భూ హక్కులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : కూటమినేతలు



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** మండలంలో వంచుల పంచాయతీ పరిధిలోని వీరవరం గ్రామంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా 102 మంది రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రైతుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూ చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో గూడెంకొత్తవీధి మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ సభ్యులు గొర్లె వీర వెంకట్,సహకార బ్యాంకు చైర్మన్ మొట్టడం నూకరాజు, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, ఏఎంసీ డైరెక్టర్ ముట్టడం శరభన్న, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు,పూజారి వెంకటరమణ, పీసా పూజారి నారాయణమూర్తి, మాజీ సర్పంచులు వనపల కాసులమ్మ, వి. రోజు నాగరాజు, మండల క్లస్టర్ ఇన్చార్జి వడేల పాండురాజు, ముర్ల భూపతి, గెమ్మెలి సత్యనారాయణ, వనపల ఈశ్వరరావు, గుండ్ల రఘువంశి, పాంగి శ్రీను, మండల సర్వేయర్ ఆదినారాయణ, వీఆర్వో అచ్చిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విశాఖ బీచ్ రోడ్ వద్ద 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్' సంచార ప్రయోగశాలను అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కళ్యాణ్ చక్రవర్తి సోమవారం ప్రారంభించారు. ఇందులో ఆహార కల్తీని అక్కడికక్కడే గుర్తించే ఆధునిక యంత్రాలు, పాల కల్తీ నిర్ధారణ మిషన్ ఉన్నాయి. విద్యార్థులు, ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించడమే దీని ఉద్దేశం. నమూనాలను ప్రాథమ : మనం న్యూస్ విశాఖపట్నం

# చేనేత , హస్త కళల ను ప్రోత్సహించండి



**ఉక్కునగరం, అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** డా.బి.ఆర్..అంబేడ్కర్ కళా క్షేత్రం ( సి. డబ్ల్యు సి -1) లో కొనసాగుతున్న చేనేత , హస్త కళల కు విశేష స్పందన లభించింది. గృహోపకరణాలు , చేనేత , హస్త కళల కు సంబంధించిన అన్ని ఒకే చోట లభిస్తున్నాయి . చేనేత , హస్త కళల ను ప్రోత్సహించాలని , ఈ ప్రదర్శన ఈనెల 18 వరకు కొనసాగుతుందని ప్రదర్శన నిర్వాహకులు కె. హరీష్ తెలిపారు . ఉక్కు నగర వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హరీష్ కోరారు

# విశాఖ జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల నుంచి బాండ్ల సేకరణ..తేదీల వివరాలు విడుదల

**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఏపీ సిఐడి ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించిన అగ్రిగోల్డ్ బాండ్ల సేకరణ కార్యక్రమం విశాఖపట్నం జిల్లాలో నిర్వహించబడుతోంది. తదుపరి బాండ్ల సేకరణ కార్యక్రమం క్రింది షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడుతుందని పోలీసు కమీషనర్ తెలిపారు. నిర్దేశించిన తేదీలలో హాజరు కాలేని బాధితుల కోసం అవసరాన్ని బట్టి మరో తేదీని నిర్ణయించి ముందుగా తెలియజేయడం జరుగుతుంది. విశాఖపట్నం జిల్లాలోని మిగిలిన మండలాలకు సంబంధించిన బాండ్ల సేకరణ తేదీలను త్వరలో ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. తీసుకురావలసిన పత్రాలు: బాధితులు ఒరిజినల్ బాండ్లను పరిశీలనకు చూపించి, సంతకం చేసిన కలర్ జిరాక్స్ తో పాటు ఆధార్, పాన్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను సమర్పించాలి. బాండ్ల సేకరణ కేంద్రం: పోలీసు కళ్యాణ మండపం, సిటీ ఏ ఆర్ గ్రౌండ్స్ ప్రక్కన, పోలీసు కమీషనరేట్, సూర్యాబాగ్, విశాఖపట్నం సిటీ

## ఉత్తరాంధ్రకు వర్ష సూచన..అక్టోబర్ 14 నుంచి 17 వరకు వర్షాలు కురిసే అవకాశం

**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనల నేపథ్యంలో ఉత్తరాంధ్రతో పాటు కోస్తాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 13 ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో అక్టోబర్ 14 నుంచి 17 వరకు కోస్తాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాల తీవ్రత ప్రాంతాలను బట్టి మారవచ్చు. అయితే ఏ జిల్లాలో ఎంత వర్షం కురుస్తుందనే దానిపై తాజా వాతావరణ బులెటిన్ను పరిశీలించాల్సి ఉంటుంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే ముందు వాతావరణ శాఖ సూచనలు గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

# మాకు న్యాయం చేయండి సారు...
# అంటూ నిరుపేద గిరిజన నిరక్షరాస్యత అభాగ్య మహిళ

- అధికారుల తప్పిదానికి శిక్ష పేద కుటుంబానికేనా?
- తల్లి వందనం కోసం రెండేళ్లుగా ఎదురుచూపులు..
నెల రోజుల్లో న్యాయం చేస్తామన్న అధికారి హామీ ఏమైంది?
- ఒక పేద ఆదివాసీ మహిళకు న్యాయం
జరగాలంటే ఆమె ఎన్నిసార్లు కలెక్టరేట్ మెట్లు ఎక్కాలి?
- మనం పత్రికల్లో వార్త ...స్పందించి హామీ
-అమలు చేసే బాధ్యత ఎవరిది?
- పూరిగుడిసెలో పుట్టటమే ఆమె చేసిన నేరమా?



**పోలవరం జిల్లా (చింతూరు , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం చేసే తప్పిదానికి పేద కుటుంబం శిక్ష అనుభవించాలా? అధికారుల నిర్లక్ష్యానికి ఓ నిరుపేద ఆదివాసీ విద్యార్థిని చదువుకు అందాల్సిన సాయం నిలిచిపోవాలా? సమస్యను పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చినా నెలలు గడుస్తున్నా ఫలితం లేకపోవడానికి కారణమేంటి? చింతూరు మండలం వీరాపురానికి చెందిన పీసం లక్ష్మి కుటుంబానికి తల్లి వందనం పథకం అందని పరిస్థితి ఈ ప్రశ్నలను లేవనెత్తుతోంది. వీరాపురం గ్రామానికి చెందిన పీసం లక్ష్మి, పీసం నాగయ్య దంపతుల కుమార్తె భావ్యశ్రీ చింతూరు మండలంలో మూడో తరగతి చదువుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు అర్హత ఉన్నప్పటికీ, కుటుంబ వివరాల్లో తమకు సంబంధం లేని రాజ్‌కుమార్ అనే వ్యక్తి వివరాలు అనుసంధానమవడంతో తల్లి వందనం పథకానికి అనర్హులుగా చూపుతున్నారని బాధిత కుటుంబం చెబుతోంది. కుటుంబ వివరాల్లో ఆదాయపు పన్ను చెల్లించే వ్యక్తి ఉన్నట్లు నమోదవడమే తమకు సమస్యగా మారిందని వాపోతోంది.

### మనం పత్రికలో వార్త.. అధికారి హామీ.. అయినా పరిష్కారం ఎక్కడ?

ఈ సమస్యపై గతంలో మనం పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో అప్పటి చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నెల రోజుల్లోనే తల్లి వందనం లబ్ధిదారుల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పాత్రికేయులను పిలిచి మరీ వెల్లడించారు. అయితే, అధికారి ఇచ్చిన



GOVERNMENT OF ANDHRA PRADESH
TRIBAL WELFARE DEPARTMENT INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY, CHINTURU, POLAVARAM DISTRICT.

From:
Sri. Shubham Nokhwal., I.A.S.,
Project Officer,
I.T.D.A., Chinturu, Polavaram District.

To:
The Director,
SGSW Department,
Andhra Pradesh,
Vijayawada.

Sir/Madam,

Sub: Household Mapping — Not Receiving Thalliki Vandhanam benefits due to Wrong Person Mapping issues - Reg.

Ref: 1. Representation from **MPDO, MEO & WEA, Chinturu (Grievance Id: 2608031628048684217301)** dt: 07-08-2026.
2. Published article in "Manam" News Paper dt:07-08-2026.

****

**Kind attention is invited to the subject and reference cited above.**

**Smt Peesam Laxmi (Aadhaar: 2779 2096 6023) and Peesam Nagaiah**, a couple from Veerapuram Village, Chinturu Mandal, Polavaram District submitted a grievance dated **03-08-2026** stating that their only child Peesam Bhavya Sri, who is studying in 3rd standard in Chinturu mandal, has not been receiving Thalliki Vandanam Benefits for the last two years.

The family's status under Thalliki Vandanam is shown as ineligible on the grounds that an **'Income Tax Payee exists in the family'**. The family of Smt. Peesam Laxmi Nagaiah belongs to an economically vulnerable household and resides in modest housing conditions. It appears that an unknown person named **RajKumar (Aadhaar No. XXXX-XXXX-8684)**, who is not a resident of the village and has no association with the family, has been incorrectly mapped to their household in the household database.

Further, during their continuous visits to the Village Secretariat and the concerned MPDO of the Mandal, it was verified that the couple are otherwise eligible for Thalliki Vandanam benefits. However, due to the incorrect mapping of the said person to their household, the family has been marked as ineligible and has consequently been unable to receive the benefit. The applicant is therefore facing difficulty in meeting the educational expenses of their child without the Government support under Thalliki Vandanam. The applicants have also submitted **a grievance (Grievance ID:26080316280486842173 01)** and the concerned authorities gave representations (Annexure) at the field level seeking resolution of the issue.

In view of the above, I request you to kindly examine the matter and take necessary action to rectify the incorrect household mapping in the household database. This will enable the applicant to receive Thalliki Vandhanam benefits, in accordance with the applicable rules.

Yours faithfully,

Digitally signed by
SHUBHAM NOKHWAL
Date: 05-09-2026
15:55:59

Project Officer,
ITDA, Chinturu
Polavaram District

హామీతో బాధిత కుటుంబం సమస్య తీరుతుందని ఆశపడింది. కానీ ఆ ఆశ ఇప్పటికీ నెరవేరకపోవడం బాధాకరం. అధికారులు హామీ ఇచ్చిన తర్వాత కూడా ఆ కుటుంబానికి లబ్ధి అందకపోతే, ఆ హామీ అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎవరిది? సమస్య పరిష్కారానికి ఎన్ని రోజులు పట్టాలి? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

### సెప్టెంబరు 5న లేఖ రాసినా.. ముందుకు సాగని సమస్య!

కుటుంబ వివరాల్లో తప్పుడు మ్యాపింగ్‌ను సరిచేసి, నిబంధనల ప్రకారం లబ్ధి కల్పించాలని కోరుతూ చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొఖ్వాల్ 2026 సెప్టెంబరు 5న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు లేఖ రాసినట్లు గతంలో వెల్లడైంది. అంటే సమస్య అధికారుల దృష్టికి వెళ్లలేదని చెప్పడానికి వీల్లేదు. అయినప్పటికీ బాధిత కుటుంబానికి ఇప్పటివరకు పరిష్కారం లభించకపోవడమే అసలు ఆవేదన. గ్రామ సచివాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు తిరగాలి.. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలి.. చివరకు న్యాయం కోసం కలెక్టరేట్ మెట్లు ఎక్కాలి. ఒక చిన్న కుటుంబ వివరాల తప్పిదాన్ని సరిచేయడానికి ఓ నిరుపేద మహిళ ఇన్ని కష్టాలు పడాల్సిన అవసరం ఏముంది? ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోతే దాని భారం పేదల మీదే పడాలా?

### ముఖ్యమంత్రి స్థాయిలోనూ చర్చకు వచ్చిన హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్ సమస్య

కుటుంబ వివరాల అనుసంధానం, హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో తప్పిదాల వల్ల అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకపోవడం ఒక్క కుటుంబానికే పరిమితమైన సమస్య కాదు. ఈ తరహా సమస్యలపై ముఖ్యమంత్రి స్థాయిలోనూ స్పందన, పునఃపరిశీలన అవసరమనే చర్చ సాగుతోంది. కుటుంబ వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసి, వాస్తవ అర్హత ఆధారంగా లబ్ధి అందించాల్సిన అవసరం ఉంది. ఒకవేళ నిజంగానే సంబంధం లేని వ్యక్తి వివరాలు ఈ కుటుంబానికి అనుసంధానమైతే, ఆ తప్పిదాన్ని గుర్తించి సరిచేయాల్సింది అధికారులే. సంబంధం లేని వ్యక్తి ఆదాయ వివరాల కారణంగా అర్హత ఉన్న కుటుంబం నష్టపోకుండా చూడాలి. అదే సమయంలో నిబంధనల ప్రకారం అర్హతను పరిశీలించి, లబ్ధి మంజూరుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి.

### పేదవారు కాబట్టే పట్టించుకోవడం లేదా?

కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నవారు తమకు అన్యాయం జరిగితే న్యాయస్థానాలను ఆశ్రయించగలరు. న్యాయపోరాటానికి అవసరమైన సమయం, డబ్బు, సహకారం సమకూర్చుకోగలరు. కానీ రోజువారీ కూలి, చిన్నచిన్న పనులపై ఆధారపడే ఆదివాసీ కుటుంబానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడమే పెద్ద భారంగా మారుతుంది. న్యాయపోరాటం చేయలేని స్థితిలో ఉన్నారని వారి సమస్యను పట్టించుకోకపోతే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరికి ఉపయోగపడాలి? ఈ కుటుంబం విషయంలో అధికారుల నిర్లక్ష్యం చేశారని నిర్ధారణకు ఆధారాలు లేవు కానీ ఫిర్యాదులు, పత్రికా కథనం, ఉన్నతాధికారి హామీ ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం మాత్రం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.. న్యాయం చేయాలి

బాధిత కుటుంబం హౌస్‌హోల్డింగ్ వివరాలను తక్షణమే పరిశీలించి, తప్పుడు మ్యాపింగ్ ఉంటే సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. భావ్యశ్రీ తల్లి వందనం పథకానికి అర్హురాలో లేదో స్పష్టంగా నిర్ధారించి, అర్హత ఉంటే నిబంధనల ప్రకారం లబ్ధి కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీపై అధికారులు సమాధానం చెప్పడంతో పాటు, సమస్య పరిష్కారానికి నిర్దిష్ట గడువు ప్రకటించాలని కోరుతున్నారు.

# ఏపీ లోని నాలుగు ప్రభుత్వ ఐటిఐ ల ఆధునీకరణకు ఏఎం/ఎన్ఎస్ ఇండియా వాటాదారుల ఒప్పందం




**అనకాపల్లి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ఆర్సెలర్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్త సంస్థ అయిన ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఎం/ఎన్ఎస్ఇండియా), ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి సామర్థ్యాల పెంపు కోసం ప్రభుత్వ ఐటిఐ లను ఆధునీకరించే (పీఎం సేతు) పథకం కింద విశాఖపట్నం క్లస్టర్‌లోని నాలుగు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల (ఐటిఐ ల) ఆధునీకరణ కోసం భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో వాటాదారుల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో ఆమోదం పొందిన పెట్టుబడి ప్రణాళిక అమలుకు ఏఎం/ఎన్ఎస్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి పనిచేసే విధానం అధికారికంగా ఖరారైంది. తదుపరి దశలో ఐటిఐ ల ఆధునీకరణ, నిర్వహణ బాధ్యతలను చేపట్టేందుకు ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్ పివి) ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఏఎం/ఎన్ఎస్ ఇండియాకు 51 శాతం వాటా ఉండగా, కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెరో 24.5 శాతం వాటాను కలిగి ఉంటాయి. నాలుగు ఐటిఐ లలో శిక్షణ సదుపాయాలు, కోర్సులు, బోధనా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ఒప్పందం కీలక ముందడుగు. పీఎం సేతు పథకం కింద జాతీయ స్టీరింగ్ కమిటీ ఆమోదం పొందిన తొలి ప్రణాళికగా ఈ క్లస్టర్ వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక నిలిచింది. రూ.200 కోట్ల ఆమోదిత పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక సదుపాయాలు, నవీకరించిన కోర్సులు, ప్రాయోగిక శిక్షణ ద్వారా తయారీ రంగం, సంబంధిత పరిశ్రమల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి , రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి మన యువతకు కొత్త అవకాశాలను కల్పించేలా చూడటం మా ప్రాధాన్యత. ఏఎం/ఎన్ఎస్ ఇండియాతో ఈ భాగస్వామ్యం ద్వారా నాలుగు ప్రభుత్వ ఐటిఐ ల విద్యార్థులకు పరిశ్రమలు కోరుకునే ప్రాయోగిక నైపుణ్యాలు అందుతాయి. శిక్షణ సదుపాయాలను మెరుగుపరచడం, సాంకేతిక విద్యలో పరిశ్రమల అనుభవాన్ని తీసుకురావడం ద్వారా యువత ఉపాధి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. ఏఎం/ఎన్ఎస్ ఇండియా డైరెక్టర్ ఉ వైస్ ప్రెసిడెంట్ హెచ్ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ అశుతోష్ తెలాంగ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో యువత ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు ఏఎం/ఎన్ఎస్ ఇండియా కట్టుబడి ఉందన్నారు.

# జీవీఎంసీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన గాజువాక సీఐ వాసు నాయుడు



**గాజువాక , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** త్వరలో జరగనున్న జీవీఎంసీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను గాజువాక పోలీస్ స్టేషన్ సీఐ సి.హెచ్. వాసు నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం, దివ్యాంగ ఓటర్లు వీల్‌చైర్‌పై సులభంగా వెళ్లేందుకు ర్యాంపుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ మార్గాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. అలాగే ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల గురించి కూడా వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఓటర్ల రాకపోకలకు అనుకూలమైన పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేందుకు పోలీస్ శాఖ తరపున ముందస్తు పరిశీలన నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా సంబంధిత ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఎన్నికల విధుల నిర్వహణలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జీవీఎంసీ స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు గాజువాక పోలీస్ శాఖ అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# కాలేజీ విద్యార్థినికి వాసుపల్లి ఆర్థిక సాయం

## ఫీజు నిమిత్తం రూ.5000 అందజేసిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే



**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కారానికి తానెప్పుడూ ఎప్పుడూముందుంటుంటానని మాజీ ఎమ్మెల్యే, వైకాపా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఆశీల్ మెట్ట లోని తన కార్యాలయంలో 42వ వార్డు జ్ఞానాపురం ప్రాంతం కాపు కులానికి చెందిన కాలేజీ విద్యార్థిని కాశీపురం పావనికి కాలేజీ ఫీజు నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు తానుఎంత వారికైనా వెళ్తానని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం అనేది ఎక్కడా కనిపించలేదని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు అంతామంచే జరిగిందని పేర్కొన్నారు. ఆయన హయాం లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ప్రజలను నిండా ముంచేసిందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నేడు ఆకాశాన్ని అంటున్నాయని అన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో ఈ ప్రభావం తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపా మెజార్టీ సీట్లు సాధిస్తుందని వెల్లడించారు ఈ కార్యక్రమం లో స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ,స్టేట్ మహిళా నాయకురాలు రీసు అనురాధ, జిల్లా మచ్చకర ప్రెసిడెంట్ వాసుపల్లి ధనరాజు, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవి తేజ, అంబటి అప్పలరాజు తదితరులు పాల్గున్నారు

# రైతు బజార్లలో తక్కువ ధరకే

# నాణ్యమైన సన్నబియ్యం : డిఎస్ఓ భాస్కర్ రావు




**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని తక్కువ ధరకే రైతు బజార్ల ద్వారా అందించడం జరుగుతోందని ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ అధికారి భాస్కర్ రావు తెలిపారు . ఇప్పటికే రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బీపీటీ రకం సన్నబియ్యాన్ని తక్కువ ధరకు అందిస్తున్నామని, దీనికి అదనంగా కే ఎన్ ఎం / ఆర్ ఎన్ ఆర్ మంచి రకం సన్నబియ్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కిలో ధరలు: ఈ విధంగా కే ఎన్ ఎం / ఆర్ ఎన్ ఆర్ రకం -50 కిలో , బీపీటీ రకం -49 కిలో, 26 కిలోల బ్యాగ్‌లలో లభ్యం. అని ప్రకటన ఇచ్చారు . విశాఖ పట్నం వినియోగదారులకు నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు రైతు బజార్ల నందు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని. ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖలిఅధికారి డి ఎస్ ఓ భాస్కర్ రావు తెలిపారు

# దేవరాపల్లిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల

# పరిశీలన..తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, ఎంఈఓ క్షేత్రస్థాయి పర్యటన



**దేవరాపల్లి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** రానున్న ఎన్నికల నేపథ్యంలో దేవరాపల్లి మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి పరిశీలించారు. మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎస్సై సత్యనారాయణ సంయుక్తంగా మండలంలోని పలు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, భద్రతా పరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ - ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలు తగ్గించి సామాన్యులను ఆదుకోవాలి : వైసీపీ నేతలు



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల బతుకులు భారంగా మారాయని వైఎస్ఆర్సీపీ నేతలు మాజీ ఎంపీపీ బోయిన కుమారి, పంచాయతీరాజ్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా కోశాధి కారి కుందేరి రామకృష్ణ విమర్శించారు. సోమవారం జీకేవీధి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ కూరగాయలు, పప్పులు, బియ్యం, వంటనూనె నుంచి పెట్రోల్, డీజిల్ వరకు అన్ని వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభావాన్ని సాకుగా చూపకుండా ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతు బజార్ల ద్వారా నిత్యావసర సరుకులను అందుబాటు ధరలకు అందించేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. ఇప్పటికైనా ధరలు తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## చింతూరు మన్యం పర్యాటక అభివృద్ధికి నావంతుకృషి చేస్తా!

### పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పోలవరం జిల్లా (చింతూరు , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** చింతూరు మన్యంలో ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకట్టుకునేలా ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మోతుగూడెం, పొల్లూరు జలపాతాలు, పోర్‌బై డ్యామ్ ప్రాంతాలను సందర్శించారు. అక్కడి ప్రకృతి అందాలను పరిశీలించి, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను తెలుసుకున్నారు. అరకు, మారేడుమిల్లి తరహాలో చింతూరు మన్యాన్ని కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకోసం మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరిగి, వారి జీవనోపాధికి తోడ్పాటు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. చింతూరు మన్యంలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్తానని తెలిపారు. ప్రకృతి అందాలకు నిలయమైన చింతూరు ప్రాంతానికి సరైన ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు కల్పిస్తే పర్యాటకంగా మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ఈ పర్యటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఈ పర్యటనలో జనసేన చింతూరు మండల ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, యువజన విభాగం నాయకులు మల్లిపూడి సతీష్, పయ్యుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా క్యారమ్స్ పోటీలు



**కవిటి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** మండలంలోని రామయ్య పుట్టుగ లో నియోజకవర్గస్థాయి క్యారమ్స్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. రామయ్యపుట్టుగలో సీనియర్ క్యారమ్స్ క్రీడాకారుడు బెం దాలం వేణుగోపాల రావు స్మారక క్యారమ్స్ పోటీలను బో రివంక గిరిధర్ రా లో 70వ జన్మదిన సందర్భంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ పోటీలు సింగర్స్. మరియు డబుల్స్ విభాగంలో జరుగు తున్నట్లు ఈ పోటీలకు సుమారు 30 మంది క్రీడాకారులు పాల్గొ న్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని గెలుపొందిన విజేతలకు నగదు తో పాటు షీల్డ్ అందించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు పటిష్ట పోలీసు భద్రత

- జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్
- సుమారు 800 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు
- సీసీ కెమెరాలు, లైవ్ డ్రోన్లతో నిరంతర నిఘా





**శ్రీకాకుళం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** కొత్తమ్మ తల్లి ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో మునుపెన్నడూ లేని విధంగా విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 40 మంది ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో పాటు క్రైమ్ టీమ్, స్పెషల్ పార్టీ, రోప్ పార్టీ, హోంగార్డుల బృందాలు విధులు నిర్వహించనున్నాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతర నిఘా**

ఉత్సవాల ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, లైవ్ డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వీటిని పర్యవేక్షించేందుకు ఎల్ఈడీ తెరలతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, రద్దీ ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

**అత్యవసర సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు**

భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు మెడికల్ సిబ్బంది, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు అగ్నిమాపక సేవలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రత, రద్దీ నియంత్రణ, అత్యవసర పరిస్థితుల నిర్వహణ కోసం పోలీసు ఔట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దేవాదాయ, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించి, సూచనలు పాటిస్తూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.







# గంటా సమక్షంలో టీడీపీలో చేరిన 6 వార్డు వైసీపీ నేతలు





**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** జీవీఎంసీ 6 వార్డులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో భీమిలి నియోజకవర్గం 1 వ వార్డు నుంచి, ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామం నుంచి వరుసగా టీడీపీలో చేరికలు జరగగా, తాజాగా కొమ్మాది, అమరావతి నగర్, ఎన్టీఆర్ కాలనీ, సాయిరాం కాలనీ తదితర ప్రాంతాల నుంచి 100 మందికి పైగా వైసీపీకి గుడ్ బై చెప్పారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ మన్యాల సోంబాబు ఆధ్వర్యంలో వైసీపీ మాజీ వార్డు అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, ముఖ్య నాయకులు కనకరాజు, సంజీవ్, మన్యాల హనుమంతు, గణేష్ తదితరులు పార్టీలో చేరారు. పసుపు కండువాలు కప్పి గంటా వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా అనేకమంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో భీమిలి పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, వార్డు అధ్యక్షుడు గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి మండలంలో విషాదం విద్యుత్ స్తంభం పైనుంచి పడి యువకుడు మృతి



**దేవరాపల్లి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీ పరిధిలోని కోడాపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం పైనుంచి కిందపడి యువకుడు మృతి చెందాడు. ఎస్సై వి సత్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యూరు మండలం పెదమాకవరం పంచాయతీ పరిధిలోని గానుగుల గ్రామానికి చెందిన దుచ్చరి హరిబాబు (24). ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పైనుంచి కిందపడ్డాడు. వెంటనే చికిత్స నిమిత్తం కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అదే రోజు సాయంత్రం 4.50 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు కొయ్యూరు మండలం పెద్ద మాకవరం పంచాయతీ పరిధిలోని గానుగుల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి అన్న దుచ్చరి పవన్ మూర్తి సోమవారం ఉదయం దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. తన తమ్ముడి మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదుదారుడు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## దేవరాపల్లిలో ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో గంజాయి తనిఖీలు - నార్కోటిక్ డాగ్ తో సంతలో విస్తృత సోదాలు



**దేవరాపల్లి , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ):** దేవరాపల్లి మండల కేంద్రంలో ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఆదివారం జరిగే దేవరాపల్లి వారపు సంత నందు అక్రమంగా గంజాయి రవాణా అవగాహన కోసం ఎస్సై సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సంతకు వచ్చే బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు సంత ప్రాంగణం మొత్తం క్షుణ్ణంగా సోదా చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ – మండలంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు తావు లేదని, యువత భవిష్యత్తును కాపాడేందుకు ఇలాంటి డ్రైవ్ లు నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో దేవరాపల్లి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేటర్ టికెట్ ఆశిస్తూ బయోడేటా అందజేసిన బుచ్చా రామురెడ్డి







**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్, 35వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుచ్చా రామురెడ్డి, వారి కుమారుడు దక్షిణ నియోజకవర్గం తెలుగు యువత ప్రెసిడెంట్ బుచ్చా శ్రీను సోమవారం పలువురు టీడీపీ నాయకులను కలిశారు. పాత 35వ వార్డు, కొత్త 37వ వార్డు నుండి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వాల్సిందిగా కోరుతూ బయోడేటా అందజేశారు. ఇందులో భాగంగా విశాఖ పార్లమెంటు జీవీఎంసీ ఎన్నికల అభ్యర్థుల పరిశీలకులు ఎండీ షరీఫ్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ , విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ శ్రీ భరత్ , జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గండి వెంకట పట్టాభి రామ్, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ , విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ లోడగల కృష్ణ తదితర పార్టీ నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు.

# పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల అక్రిడేషన్లు మంజూరు చేయండి

**- మూడో విడత అక్రిడిటేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని వినతి**

**- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన మంజూరు చేయాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులను పరిశీలించేందుకు అక్రిడిటేషన్ కమిటీ మూడో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సుమారు 700 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆలస్యంగా దరఖాస్తు చేసుకున్న వంద మందికి పైగా జర్నలిస్టులు ఇంకా అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని గంట్ల శ్రీనుబాబు కలెక్టర్ కి వివరించారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర అధికారిక ప్రయోజనాలు పొందేందుకు అక్రిడిటేషన్ కార్డులు అవసరమవుతున్న నేపథ్యంలో పెండింగ్ దరఖాస్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని గంట్ల శ్రీనుబాబు కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ఫైలును ఇప్పటికే పరిశీలించినట్లు తెలిపారని, వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు గంట్ల శ్రీనుబాబు వెల్లడించారు. అర్హులైన జర్నలిస్టులకు ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈ సమావేశంలో బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా కార్యదర్శి కింతాడ మదన్ స్మాల్ అండ్ న్యూస్ పేపర్స్ ప్రతినిధులు పిల్లా సతీష్, రమేష్, వినయ్, శ్రీలత, గౌతమ్, వెంకటరమణ, కిరణ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సాగర్ నగర్ బీచ్ రోడ్ లో బాణసంచా పేల్చడం నిషేధం - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ద్వారక ఏసిపి హెచ్ మల్లేశ్వరావు



**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** అరిలోవా పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ నగర్ బీచ్ రోడ్, కోకో అరీనా, సీతకొండ వ్యూ పాయింట్, జోడుగుల్లపాలెం ప్రాంతాల్లో బాణసంచా పేల్చడం నిషేధించినట్లు ద్వారక సబ్ డివిజన్ ఏసీపీ హెచ్. మల్లేశ్వరరావు తెలిపారు. ఈ ప్రాంతాలు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం / జూ పార్క్ కు ఆనుకుని ఉన్నాయి. ఇక్కడ జింకలు, నెమళ్లు (జాతీయ పక్షి), కోతులు, అడవి పందులు మరియు అనేక రకాల పక్షులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఇది పర్యావరణ సున్నిత ప్రాంతం.అయినందువలన ఇటీవల కొంతమంది వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఈ ప్రాంతంలో పెద్ద శబ్దాలతో బాణసంచా కాల్చడం వలన వన్యప్రాణులు భయభ్రాంతులకు గురై జనావాసాల్లోకి వస్తున్నాయి. దీనివలన మనుషులకు, జంతువులకు ప్రమాదం ఏర్పడుతోంది. నెమళ్లు, పక్షులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. సాగర్ నగర్, చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వృద్ధులు, చిన్నారులు, రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య కాలంలో అర్ధరాత్రి సమయంలో పుట్టినరోజు వేడుకల సందర్భంగా బాణసంచా కాల్చిన వారిపై కేసులు నమోదు చేసి గౌరవ కోర్టు నందు రెస్పాండెంట్స్ ను ప్రొడ్యూస్ చేయగా వారికి ఫైన్ తో కూడిన శిక్షను గౌరవ జడ్జి విధించారు. ప్రజలకు విజ్ఞప్తి: సాగర్ నగర్ బీచ్ రోడ్ లో బాణసంచా కాల్చరాదు, అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరవేయరాదు, జంతువులను, పక్షులను వేధించరాదు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని ఏసీపీ, ద్వారక సబ్ డివిజన్, హెచ్ మల్లేశ్వరావు హెచ్చరించారు

## అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల సేకరణకు తేదీలు ఖరారు

### సిఐడి డీఎస్పీ ఎన్. కాళిదాస్

**శ్రీకాకుళం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఏపీ సీఐడీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల ఒరిజినల్ బాండ్ల సేకరణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఇందులో భాగంగా ఎల్.ఎన్.పేట, జి.సిగడాం, లావేరు మండలాల బాధితల నుంచి బాండ్ల సేకరణకు తేదీలను ఖరారు చేయడం జరిగింది అని సిఐడి డీఎస్పీ ఎన్. కాళిదాస్ సోమవారం ఒక ప్రకటన రూపంలో తెలిపారు.

**బాండ్ల సేకరణ షెడ్యూల్ వివరాలు:**

అక్టోబర్ 13, 14, 15: ఎల్.ఎన్.పేట, జి.సిగడాం మండలాలు. అక్టోబర్ 16, 17, 19, 21: లావేరు మండలం. సంబంధిత మండలాల బాధితులు తమకు కేటాయించిన తేదీల్లో బాండ్ల పరిశీలన, సేకరణ కార్యక్రమానికి హాజరుకావాలి. నిర్దేశించిన తేదీల్లో హాజరుకాలేని బాధితుల సౌకర్యార్థం అవసరాన్ని బట్టి మరో తేదీని నిర్ణయించి ముందుగా తెలియజేయడం జరుగుతుంది. శ్రీకాకుళం జిల్లాలోని మిగిలిన మండలాల బాండ్ల సేకరణ తేదీలను త్వరలో ప్రకటిస్తారు.

**మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:**

సీఐడీ డీఎస్పీ ఎన్. కాళిదాస్: 7036228899, సీఐడీ ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి: 9963900824, సీఐడీ ఇన్‌స్పెక్టర్ శంకర్రావు: 8500636300, సీఐడీ ఇన్‌స్పెక్టర్ సూర్య మౌళి: 9491935005

**పరిశీలన కేంద్రం వివరాలు:**

శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో, ఎస్సీ/ఎస్టీ సెల్ భవనం పై అంతస్తులోని ఫ్యామిలీ కౌన్సెలింగ్ హాల్‌లో ప్రత్యేక బాండ్ల పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## విశాఖ గీతం యూనివర్సిటీలో అగ్నిప్రమాదం..!




**విశాఖపట్నం , అక్టోబర్ 12 ( మనం న్యూస్ ) :** విశాఖ గీతం యూనివర్సిటీలో అగ్నిప్రమాదం..!..విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో నాలుగవ అంతస్థులో ప్రమాదం..సకాలంలో మంటలు అదుపు చేయడంతో తప్పిన ప్రమాదం..దట్టమైన పొగలు వ్యాపించటంతో ఇబ్బందిపడ్డ విద్యార్థులు.